క్లుప్తంగా

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



పెర్కిట్(ఆర్మూర్): యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని నార్కోటిక్స్ డీఎస్పీ సోమనాథం సూచించారు. ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అనంతరం మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఎస్సై ఇంద్రకరణ్‌రెడ్డి, కళాశాల కార్యదర్శి దేవేందర్, ప్రిన్సిపల్ పాండే, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

బోధన్: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 23లోపు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే 26న హైదరాబాద్‌లో మహా ధర్నా నిర్వహించనున్నామని వెల్లడించారు.

బోధన్‌లో 'న్యాయ సేవా దినోత్సవ' ర్యాలీ



బోధన్: పట్టణంలో శుక్రవారం న్యాయ సేవ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయసేవ అధికార సంస్థ అధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. న్యాయ సేవ దినోత్సవానికి సంబంధించిన అంశాలను నిర్వాహకులు వివరించారు. న్యాయ సేవ అధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. పారా లీగల్ వలంటీర్ పద్మాసింగ్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



ఎడపల్లి(బోధన్): ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని జానకంపేట్ సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.ఏదైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సిబ్బందికి తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ మిద్ద నరేందర్, సెంటర్ ఇన్‌చార్జి బండారి నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సమస్యలు పరిష్కరిస్తా



బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లోని గ్రంథాలయంలో సమస్యలను పరిష్కరిస్తానని, సౌకర్యాలు, బుక్స్ కొరత ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. పట్టణంలోని గ్రంథాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. గ్రంథాలయ సిబ్బందితోపాటు, విద్యార్థులతో సమస్యలను తెలుసుకున్నారు. యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తలారి నవీన్‌కుమార్ తదితులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



బాల్కొండ: మండల కేంద్రానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు శుక్రవారం బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్, కోపరేటివ్ యూనిన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు వెంకటేశ్, ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే సర్వే

- రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్
- పలు గ్రామాల్లో 'సమగ్ర సర్వే'ను పరిశీలించిన అధికారులు



సాలూరలో కంప్యూటర్ ఆపరేటర్లతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో



అంకాపూర్‌లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్

బాల్కొండ: రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను చేపడుతున్నట్లు రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. మండల కేంద్రంలో చేపడుతున్న సర్వేను శుక్రవారం ఆయన డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు సర్వేకు సహకరించాలన్నారు. మండల ప్రత్యేకాధికారి రసూల్‌బీ, ఎంపీడీవీ విజయ్‌కాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. సర్వేలో వివరాలను ఎలా పొందుపరచాలో ఎన్యుమరేటర్లకు సూచించారు. మండల ప్రత్యేక అధికారి నర్సయ్య, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి హారిక ఉన్నారు.

బోధన్: సర్వే వివరాలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. సాలూరలో తహసీల్దార్ శశిభూషణ్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణలతో కలిసి పలువురు కంప్యూటర్ ఆపరేటర్లతో మాట్లాడారు. సర్వే వివరాలను రోజువారీగా ఎప్పటికప్పుడు కంప్యూటరీకరించేందుకు ఏర్పాట్లల్లో భాగంగా సబ్ కలెక్టర్ కంప్యూటర్ సెంటర్‌ను సందర్శించారు.

ఆర్మూర్‌టౌన్: సర్వేకు వస్తున్న ఎన్యుమరేటర్లకు ప్రజలు తమ కుంటుంబ సభ్యుల వివరాలను అందించి, సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 36 వార్డులలో ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి డాటా సేకరిస్తారన్నారు.



బాల్కొండలో సర్వేను పరిశీలిస్తున్న ఎండీసీ చైర్మన్ అనిల్, డీసీసీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

సమాచారం..

■ నేడు కరెంట్ కోత

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్‌తో పాటు బాల్కొండ, ముప్కాల్, మెండోర మండలాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు పెర్కిట్ ఏడీఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు ఆయా మండలాల్లో కరెంట్ ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

■ రుద్రూర్ మండలంలో..

రుద్రూర్: మండలంలోని రాయకూర్, రుద్రూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో శనివారం విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఉంటుందని మండల ట్రాన్స్‌కో అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం3గం.ల నుంచి సాయంత్రం5గం.ల వరకు విద్యుత్ ఉండదని ఆయన వెల్లడించారు.

■ బోధన్ డివిజన్ పరిధిలో..

బోధన్‌రూరల్: బోధన్ డివిజన్ పరిధిలోని పలు విద్యుత్ సబ్ స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా నేడు (శనివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని బోధన్ ట్రాన్స్‌కో డీఈ ముక్తార్ ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలోని బెల్లాల్ సబ్ స్టేషన్, చెక్కి క్యాంపు, పెంటాకుర్దు, సాలూర, రుద్రూర్, రాయకూర్, హున్సా, పెగడపల్లి, ఊట్‌పల్లి జాకోరా, మోస్రా, పోతంగల్, తానాకాలన్, నీలా, కొత్తపల్లి సబ్ సబ్‌స్టేషన్ పరిధిల్లో మధ్యాహ్నం 3గం.ల నుంచి 5గం.ల వరకు కరెంట్ ఉండదన్నారు.

పాఠశాలలో మాక్‌పోలింగ్

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎన్నికల నిర్వహణ, ఓటు వేసే విధానం సహా పలు అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డైరెక్టర్ బండి రామాగౌడ్, మాధురి, ప్రిన్సిపాల్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



రుద్రూర్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై సాయన్న అన్నారు. మండల కేంద్రంలోని బోయిగల్లిలో శుక్రవారం రాత్రి పోలీస్ కళా బృందం పలు అంశాలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అత్యవసర సమయాల్లో 100 డయల్ ఉపయోగించాలని సూచించారు. కళా బృందం సభ్యులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలి



కమ్మర్‌పల్లి: ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించి, పటిష్టం చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్ డిమాండ్ చేశారు. కమ్మర్‌పల్లి, ఉప్లూర్, హాసకొత్తూర్, బషీరాబాద్ చౌట్‌పల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం ఆయన సంఘం సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గిపోతుందని, ప్రభుత్వ బడుల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు బాలయ్య, దాసు, రాసరి పెంటన్న, షేక్ మదర్ పాల్గొన్నారు.

మత్స్యకారులపై రాష్ట్ర ప్రభుత్వం కపట ప్రేమ



ఆర్మూర్ శివారులోని గూండ్ల చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులపై కపట ప్రేమ చూపుతోందంటూ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పట్టణ శివారులోని గూండ్ల చెరువులో శుక్రవారం ఆయన చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చేప పిల్లల విడుదలను ఆలస్యం చేయడమే రాష్ట్ర ప్రభుత్వం కపట ప్రేమకు నిదర్శనమన్నారు. ఆర్మూర్ నియోజకవర్గవ్యాప్తంగా 190 చెరువుల్లో 27 లక్షల 96వేల చేప పిల్లలను వేస్తున్నామన్నారు. గూండ్ల చెరువులో 55వేల చేప పిల్లలను వదులుతున్నామన్నారు. గంగ పుత్రులు చేపల పెంపకంతో పాటు చెరువులు ఆక్రమణ కాకుండా చూడాలని సూచించారు. ఫిషరింగ్ అధికారి ఆంజనేయులు, బీజేపీ నాయకులు పెంటయ్య, కంచెట్టి గంగాధర్, పొల్కం వేణు, చిన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

పెర్కిట్(ఆర్మూర్): బీజేపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కోరారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో శుక్రవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి పార్టీలో తమ క్రియాశీల సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, కార్యదర్శి చిన్నారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా సహస్రార్జున జయంతి



ఆర్మూర్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న క్షత్రియ కులస్తులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని చిన్నబజార్‌లోగల లక్ష్మీనారాయణ మందిరంలో శుక్రవారం క్షత్రియ సమాజ్, యువజన సమాజ్ ఆధ్వర్యంలో సహస్రార్జున జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సహస్రార్జున మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి, పూజలు నిర్వహించారు. సాయంత్రం గోల్‌బంగ్లా నుంచి సహస్రార్జున ఉత్సవ విగ్రహానికి శోభాయాత్ర నిర్వహించారు. సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డిప్రకాష్, బరాడ్ గంగామోహన్, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



బాల్కొండలో ఈరవత్రి అనిల్‌కు కేక్ తినిపిస్తున్న మానాల మోహన్‌రెడ్డి



నవీపేటలో..



బోధన్‌లో..



వేల్పూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు కేకులు కట్ చేసి, సంబురాలు చేసుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. అలాగే పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్మూర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం నిర్వహించారు. మోర్తాడ్, ఏర్గట్ల మండల కేంద్రాల్లోని కస్తూర్బా పాఠశాలలో కాంగ్రెస్ నేతలు కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. విద్యార్థులకు పరీక్షల ప్యాడ్‌లు, నోటుబుక్కులు, పెన్నులను బహుమతిగా అందించారు. రుద్రూర్‌లో అన్నదానం ఏర్పాటు చేశారు. ఉర్దూమీడియం అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్‌హాందాన్, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోద్దుటూరి వినయ్‌రెడ్డి, టీఎస్‌ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నందిపేటలో రక్తదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు..



ఆర్మూర్ పట్టణంలో..



రుద్రూర్‌లో అన్నదానం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంక్షిప్తం

చెరువుల్లో చేప పిల్లల విడుదల



వేల్పూర్: మండలంలోని 14 గ్రామాలలోగల 40 చెరువులకు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన 6,69,375 చేప పిల్లలను శుక్రవారం కాంగ్రెస్ నా యకులు విడుదల చేశారు. కార్యక్రమాల్లో వేల్పూర్ ఏఎంసీ వైస్ ఛైర్మన్ గడ్డం నర్సారెడ్డి, డైరెక్టర్ గౌరాయి నరేందర్, సొసైటీ డైరెక్టర్ రాజేందర్, నా యకులు దామోదర్‌గౌడ్, మల్లేష్, రమణ, వినోద్, రవి, రాము, స్వరూప, ఇంద్రాగౌడ్, చరణ్, భగవాన్ దాస్, మాల్లారెడ్డి పాల్గొన్నారు.

'సర్వే పరీక్ష పరిశీలన

బోధన్‌రూరల్: మండలంలోని నాగన్‌పల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈవో నాగయ్య శుక్రవారం సందర్శించి నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష, మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30న నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షలో భాగంగా నేడు మండలంలోని అన్ని పాఠశాలలో 3, 6, 9వ తరగతులకు పరీక్ష నిర్వహించామన్నారు. హెచ్‌ఎం రమేష్, ఉపాధ్యాయుడు నిజాముద్దీన్ పాల్గొన్నారు.

దంతవైద్య శిబిరం



మాక్లూర్: మండలంలోని అమ్రాద్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మేఘన డెంటల్ కళాశాల ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి,మందులు అందజేశారు. దంత వైద్యులు వెంగల్ రావు నజియా, స్నేహ, ప్రసన్న, గాయత్రి పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటివైద్య పరీక్షలు

వేల్పూర్: మండలంలోని పడగల్, లక్కోర హైస్కూళ్లలో విద్యార్థులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. పడగల్ హెచ్‌ఎం రాంచందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఎన్జీవో కార్యవర్గానికి సన్మానం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని టీఎన్జీవో కార్యాలయంలో శుక్రవారం టీఎన్జీవో జిల్లా నూతన కార్యవర్గంను ఆర్మూర్ తాలుక టీఎన్జీవో సభ్యులు సన్మానించారు. అధ్యక్షుడు నాశెట్టి సుమన్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, నేతికుంట శేఖర్, దినేష్‌బాబు, సంజీవయ్య, శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్, అతిక్ అహ్మద్ పాల్గొన్నారు.

సీవీ రామన్ జయంతి

రెంజల్(బోధన్): మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం సీవీ రామన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రెంజల్, వీరన్నగుట్ట గ్రామాల్లోని పూర్వ విద్యార్థులు రెంజల్ హైస్కూల్‌లో మండలస్థాయి క్విజ్, రంగోళి, లలిత సంగీత పోటీలను ఏర్పాటు చేశారు. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు. ఎంఈవో ఆంజనేయులు, దాతలు రిటైర్డ్ హెచ్‌ఎం విజయ ఆనందరావ్, మదుసుదన్ రెడ్డి, నర్సింగ్‌రావ్, అనుపమ, సాంబశివరావ్, ప్రసాద్, సిద్దయ్య పాల్గొన్నారు.

కందకుర్తిలో వైద్య శిబిరం



రెంజల్(బోధన్): మండలంలోని కందకుర్తి గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. జ్వరం వచ్చిన వారితో పాటు ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించి మందులను అందించారు. ఆరోగ్యంపై సలహాలు, సూచనలు చేశారు. డాక్టర్ ఉజ్మా, వైద్య సిబ్బంది రాణి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో మడలేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు జంగం వెంకటేశ్, సభ్యులు, వీడీసీ అధ్యక్షుడు సోమ దశరత్, నాయకులు పాల్గొన్నారు.

కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి

వేల్పూర్: నోట్లపై రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఫోటో ముద్రించాలని మండలంలోని రామన్నపేట్ అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం డిమాండ్ చేశారు. యూత్ సభ్యులు బాబూరావు, నర్సయ్య, గంగాధర్, అంజయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

నేడు డీవీకే విగ్రహ ఆవిష్కరణ

ఆర్మూర్: పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కార్యాలయంలో నేడు (శనివారం) ఉద్యమ నాయకుడు డీవీ కృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి కార్మికులు, విద్యార్థులు, మేధావులు పెద్దఎత్తున పాల్గొని విజవంతం చేయాలని కోరారు. నాయకులు రామకృష్ణ, దేవరాం, ముత్తన్న, సత్తెక్క, నరేందర్, ఆకుల గంగారాం, బాబన్న, దామోదర్ ఉన్నారు.

ఉద్యమాన్ని తీవ్రతరం చేద్దాం

ఆర్మూర్: అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను తీవ్రతరం చేద్దామని ఐఎఫ్‌టీయూ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పట్టణంలోని షాదీఖానాలో శుక్రవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక సభ నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నాయకులు సూర్య శివాజీ, బాలయ్య, సురేష్ బాబు, సాయిరెడ్డి, మార్క్స్, దేవన్న, పద్మ, రవి, వెంకటేష్, సంజీవ్ పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

మాక్లూర్: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మండలంలోని గుత్ప గ్రామానికి చెందిన సురేష్‌పై శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మాక్లూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నాయకులు గంగాధర్‌గౌడ్, దయాకర్‌రావు, బోరుల్ల అశోక్, వెంకటేశ్వరరావు, అలీమ్ ఉన్నారు.

మదనపల్లిలో సుభాష్ పత్రీజీ జన్మదినం

మాక్లూర్: మండలంలోని మదనపల్లి గ్రామంలో శుక్రవారం పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు జగద్గురు బ్రహ్మర్షి సీతా మహా సుభాష్ పత్రీజీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధ్యాన బంధువులు పాల్గొని ధ్యానం చేశారు.

క్రీడా దుస్తుల వితరణ



వేల్పూర్: మండలంలోని మోతె ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం హరిజన సంఘం తరపున క్రీడా దుస్తులు వితరణ చేశారు. సంఘ సభ్యులు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ నూతన ఎస్‌హెచ్‌వోగా సత్యనారాయణ గౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లో ఇంటెలిజెన్స్ సీఐగా విధులు నిర్వహించిన సత్యనారాయణగౌడ్ బదిలీపై ఆర్మూర్‌కు వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడుతానన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	క (తెలుగు)-11.45 3.05 6.25 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -9.45
స్క్రీన్-3 -	లక్కీ భాస్కర్(తెలుగు)-10.00 1.15 7.30 10.45 బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.30
స్క్రీన్-4 -	అమరన్ (తెలుగు) - 12.00 3.30 7.00 10.30
స్క్రీన్-2	అమరన్(తెలుగు)-10.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30 లక్కీ భాస్కర్ -4.15,7.30,10.45
స్క్రీన్-3	సింగం అగైన్ (హిందీ)-10.50 భూల్ భులయ్యా (హిందీ)-2.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -5.00 జితేందర్‌రెడ్డి(తెలుగు)-7.45 క(తెలుగు)-10.45
స్క్రీన్ -4	భూల్ భులయ్యా (హిందీ)=10.00 7.05 - వంచన(తెలుగు)-1.25 బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.05 సింగం అగైన్(హిందీ)-10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -10.35 లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 క(తెలుగు)- 4.30 10.30 జితేందర్‌రెడ్డి(తెలుగు)- 7.30
స్క్రీన్-3	అమరన్ -10.20, 4.20, 10.35 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30 లక్కీ భాస్కర్(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ -12.00,6.45, 10.15 క(తెలుగు)-3.30

లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,300	వెండి(కిలో)	99,000
22 క్యారెట్స్	75,017		

- నిజామాబాద్ బిజినెస్